ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ:21.08.2024 సమయం: 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. పోలాండ్ దేశంలో రెండు రోజుల అధికార పర్యటన నిమిత్తం ప్రధానమంత్రి నరేంద్రమోది ఈరోజు వార్సా చేరుకున్నారు.
2. వైద్యులు, వైద్య సిబ్బందికి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఢిల్లీలోని ఎయిమ్స్ తెలిపింది.
3. దేశవ్యాప్తంగా ఉన్న 100 మిలియన్ల రిటైల్ వ్యాపారుల సంక్షేమం కోసం సహకార ప్రయత్నాలు జరగాల్సిన అవసరం ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు.
4. దేశ వ్యాప్తంగా ఎల్లుండి మొట్టమొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవం- 2024 జరుపుకుంటారు.

EVE PM-POLAND

పోలాండ్ దేశంలో రెండు రోజుల అధికార పర్యటన నిమిత్తం ప్రధానమంత్రి నరేంద్రమోది ఈరోజు వార్సా చేరుకున్నారు. వార్సా మిలిటరీ ఎయిర్ పోర్ట్ లో మోదికి సాదర స్వాగతం లభించింది. జెమ్ సాహెబ్ నవా నగర్ మెమోరియల్ వద్ద, కొల్హాపూర్ స్మారకం వద్ద మోది పుష్ప గుచ్ఛం వుంచి నివాళులర్పిస్తారు. అనంతరం వార్సాలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడ భారతీయ సమాజంతో సంభాషిస్తారు. పోలాండ్ పర్యటన తరువాత నరేంద్రమోది ఉక్రెయిన్ సందర్శనకు వెళతారు. పోలాండ్ కు బయల్దేరే ముందు ప్రధానమంత్రి ఒక ప్రకటనలో సెంట్రల్ యూరప్ లో పోలాండ్ కీలకమైన ఆర్థిక భాగస్వామిగా ఉందన్నారు. భారత్ – పోలాండ్ల మధ్య ప్రజాస్వామ్యం విషయంలో భావసారూప్యము, పరస్పర అంకితభావము కలిగి వుంటాయని చెప్పారు. ఇక ఉక్రెయిన్ అధ్యక్షులు ఓలోద్మిర్ జెలన్స్కీ ఆహ్వానం మేరకు తాను ఉక్రెయిన్ పర్యటనకు వెళుతున్నట్టు కూడా నరేంద్రమోది తెలిపారు.

NSD

AIIMS APPEAL

ఢిల్లీలోని అఖిల భారత వైద్య విజ్ఞానాల సంస్థ – AIIMS – రోగుల ప్రయోజనాలు దెబ్బతినకుండా విధులకు హాజరు కావల్సిందిగా తమ రెసిడెంట్ డాక్టర్లకు విజ్ఞప్తి చేసింది. వైద్యులు, వైద్య సిబ్బందికి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వైద్య సిబ్బంది భద్రతకు భరోసా కల్పించేందుకు సుప్రీంకోర్టు కూడా హామీ ఇచ్చిందని ఎయిమ్స్ ఒక ప్రకటనలో తెలిపింది. ఆరోగ్య సిబ్బంది సత్వర సమస్యలు పరిష్కరించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసినట్టు ఎయిమ్స్ తెలియజేసింది. నలుగురు సభ్యులతో పాటు, అకాడమిక్ డీన్ ఈ కమిటీకి అధ్యక్షులుగా వుంటారు. వైద్య సిబ్బంది, రోగులు, సందర్శకుల భద్రత కోసం ఎయిమ్స్ పదిహేను మంది సభ్యులతో కూడిన మరొక అంతర్గత భద్రతా ఆడిట్ కమిటీని కూడా ఏర్పాటు

చేసింది. ఈ కమిటీ రాత్రింబగళ్ళు పూర్తి క్యాంపస్ లో అన్ని ప్రదేశాల్లోని భద్రతను ఎప్పటికప్పుడు గమనిస్తూ వుంటుంది.

NSD

BOYCOTT

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ బోధనాసుపత్రులలో జూనియర్ డాక్టర్లు, సీనియర్ వైద్యులు కొన్ని ప్రత్యేకమైన వైద్య సేవలను, అవుట్ పేషెంట్ సేవలను బహిష్కరించారు. కోల్ కత్తాలో హత్యాచారానికి గురైన వైద్యురాలికి న్యాయం చేయాలని, కేంద్ర పరిరక్షణ చట్టం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. దీంతో వైద్య సేవలకు ఈరోజు ఏడవరోజున కూడా అంతరాయం కలిగింది. ప్రభుత్వ ఆసుపత్రులలో భద్రతను కట్టుదిట్టం చేయవలసిన అవసరం గురించి, అలాగే హత్యాచారానికి గురైన ట్రైనీ డాక్టర్ కు న్యాయం జరగాలని వారు హైదరాబాద్ మెట్రో రైల్ లో ప్రయాణికులకు - వైద్య విద్యార్థులు వివరించారు. అనంతరం వారు పంజగుట్ట నిమ్స్ ను సందర్శించి, సీనియర్ డాక్టర్లతో కలిసి నిరసనలో పాల్గొన్నారు. నిన్న కేంద్ర మంత్రి జె.పి.నడ్డాతో చర్చ జరిపిన అనంతరం రెసిడెంట్ డాక్టర్ల సంఘం ఈ సమ్మెను విరమించాలని నిర్ణయించినప్పటికీ, డాక్టర్లు సమ్మెను కొనసాగిస్తున్నారు.

DESK

T-FIBER

తెలంగాణలో టి-ఫైబర్ కు 1779 కోట్ల రూపాయల దీర్ఘకాల వడ్డీ రహిత రుణాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు టి-ఫైబర్ తదితర అంశాలకు సంబంధించి సమర్పించిన నాలుగు ముఖ్యమైన అంశాలకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ నాలుగు ముఖ్యమైన అంశాలను పేర్కొంటూ శ్రీధర్ బాబు రాసిన లేఖకు కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయమంత్రి డాక్టర్

పెమ్మసాని చంద్రశేఖర్ సానుకూలంగా స్పందించారు. భారత్ నెట్ ఫేస్ 2 ప్రాజెక్టు అమలుకు రాష్ట్ర చోదక అమలు నమూనాను అనుసరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి చెప్పారు. 10 వేల 787 గ్రామ పంచాయితీలు, వాటికి సంబంధించిన మండలాలు, జిల్లాలను అనుసంధానిస్తూ – టి-ఫైబర్ ప్రాజెక్టు అమలవుతుంది. హైదరాబాద్ లో స్వదేశీ పరిజ్ఞానంతో కూడిన నెట్ వర్క్ ఆపరేషన్ సెంటర్ ఏర్పడుతుంది.

DESK

PIYUSH GOYAL

దేశవ్యాప్తంగా ఉన్న 100 మిలియన్ల మంది రిటైల్ వ్యాపారుల సంక్షేమం కోసం సహకార ప్రయత్నాలు జరగాల్సిన అవసరం ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఈ రోజు న్యూఢిల్లీలో జరిగిన ఉపాధి, వినియోగదారుల సంక్షేమ నివేదికపై E కామర్స్ ప్రభావం అనే అంశంపై జరుగుతున్న సదస్సు ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి ప్రసంగించారు. దేశంలో పెద్ద సంఖ్యలో రీటైల్ వ్యాపారులు ఉన్నారని, వారి వ్యాపారాలు వృద్ధి చెందేలా నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, సంప్రదాయ వ్యాపారంపై ఆధారపడిన వారికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఉద్యోగ అవకాశాల రూపకల్పన, దేశ భవిష్యత్తు విషయంలో ప్రజలు తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు.

ఎన్.ఎస్.డి.

VP - GUJARAT

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ శుక్రవారం నాడు గుజరాత్ లోని అహ్మదాబాద్, గాంధీ నగర్ లను సందర్శిస్తారు. ధన్కర్ పర్యటన సందర్భంగా గాంధీ నగర్ లోని నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీలో ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అహ్మదాబాద్ లోని

గుజరాత్ యూనివర్సిటీలో ధర్మ దమ్మ అంతర్జాతీయ సదస్సుకు అధ్యక్షత వహిస్తారు.

NSD

SPACE DAY

దేశ వ్యాప్తంగా ఎల్లుండి మొట్టమొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవం 2024 జరుపుకుంటారు. చంద్రమండలాన్ని తాకుతూ జీవితాలను స్పృశించడం... భారత అంతరిక్ష గాథ అన్న అంశంతో ఈ సంవత్సరం ఈ వేడుకలు జరుపుకుంటారు. ఈ సందర్భంగా న్యూ ఢిల్లీలోని భారత మండపంలో జరిగే ప్రధాన కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభోత్సవం చేస్తారు. న్యూ ఢిల్లీలో ఈరోజు అంతరిక్ష శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ... గత సంవత్సరం ఇదే రోజున చంద్రయాన్-3 యాత్ర సురక్షితంగా ముగిసిందని, విక్రమ్ ల్యాండర్ చంద్రునిపై దిగిందని చెప్పారు. దీంతో మన దేశం చంద్రునిపై కాలు మోపిన నాల్గవ దేశమైందని, దక్షిణ ధృవంపై వాలిన తొలి దేశమైందని తెలిపారు. అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ వచ్చే పదేళ్ళలో ఐదు రెట్లు పెరిగి 44 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని కూడా మంత్రి వివరించారు.

NSD

PM - RBI GOVERNOR

ప్రపంచ సెంట్రల్ బ్యాంకర్ రిపోర్టు కార్డులో రిజర్వ్ బ్యాంక్ వరుసగా రెండో సారి A ప్లస్ రేటింగ్ సాధించడంతో ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందనలు తెలిపారు. శక్తికాంత దాస్ నాయకత్వానికి, ఆర్థిక వృద్ధి, స్థిరత్వం కోసం ఆయన చేస్తున్న కృషికి దక్కిన గుర్తింపు అని సామాజిక మాధ్యమం ఎక్స్ లో ప్రధానమంత్రి పోస్టు చేశారు.

NSD

CM RRR REVIEW

రీజనల్ రింగ్ రోడ్డు (RRR) కోసం చేపడుతున్న భూ సేకరణ వేగం పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రీజనల్ రింగ్ రోడ్డు (RRR) కోసం చేపడుతున్న భూ సేకరణ అంశంపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఈ రోజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విషయంపై తనకు ఎపటికప్పుడు సమాచారం అందించాలని, RRR ప్రగతిపై సంబంధిత కలెక్టర్లతో రోజువారీ సమీక్ష చేయాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. దక్షిణ భాగం సంగారెడ్డి-ఆమన్‌గల్-షాద్ నగర్-చౌటుప్పల్ లోనూ భూ సేకరణ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రహదారి విషయంలో ఏవైనా సాంకేతిక సమస్యలు ఉంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని అదే సమయంలో పనులు కొనసాగించాలన్నారు. భవిష్యత్తు అవసరాల ప్రాతిపదికగా అలైన్మెంట్ ఉండాలని, క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యటించి తాను సూచించిన మార్పులకు అనుగుణంగా సమగ్ర నివేదిక పారదర్శకంగా అందించాలని ఆదేశించారు. ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు.

PN

**GOYAL E-COMMERCE**

Commerce and Industry Minister Piyush Goyal has emphasised upon collaborative efforts for the betterment of 100 million small retailers across the country. Addressing the inaugural session of net impact of e-commerce on employment and consumer welfare report in New Delhi today, Mr Goyal stressed that there are a large section of retailers out there, who still deserve affirmative action to boost their business. He said that people can't rely on e-commerce totally because people have to support them and their traditional way of business. Mr. Goyal urged citizens to play their part when it comes to jobs, opportunities and the future of the country.

---

He added that technology is a mainstream power and it means to innovate, meet consumer requirements and probably sometime more efficiently, but it should be citizen centric and democracy and socialise to larger section of society.

**VP - GUJARAT**

Vice-President Jagdeep Dhankhar will visit Ahmedabad and Gandhinagar in Gujarat on Friday. During his visit, Mr Dhankhar will address the students and faculty members at the National Forensic Science University in Gandhinagar. The Vice-President will also preside as Chief Guest at the Dharma Dhamma International Conference at Gujarat University in Ahmedabad.

**PM - RBI GOVERNOR**

Prime Minister Narendra Modi has congratulated RBI Governor Shaktikanta Das on being rated A+ for the second time in a row in Global Finance Central Banker Report Cards 2024. In a social media post, Mr Modi said, this is a recognition of Shaktikanta Das leadership at the RBI and his work towards ensuring economic growth and stability.

**THAILAND - MPOX**

Thailand has detected first suspected case of new Mpox strain today. Thailand and Sweden are the first countries of outside of Africa to detect Mpox cases of the Clade 1b variant. The Department of Disease Control found a patient with suspected clade 1 smallpox. The health authorities found that the patient has a travel history to Congo. Initial Laboratory tests are yet to confirm the strain, but officials believe it to be from Clade 1. The infected person has been quarantined in hospital.

The World Health Organization (WHO) has declared Mpox Public Health Emergency of International Concern on 14th of August in view of its prevalence and spread across many parts of Africa. According to WHO, globally since 2022 from 116 countries, more than 99 thousand cases and 208 deaths had been reported due to Mpox. **<><><>**

**AIIMS APPEAL**

The All India Institute of Medical Sciences, Delhi has appealed to its resident doctors to resume duties in the interest of patient care. In a statement, AIIMS said that the Government is committed to the cause of healthcare professionals' safety and the Supreme Court has also assured affirmative action for ensuring the safety of the medical staff. AIIMS has constituted a committee to address any immediate concerns of healthcare professionals. The committee comprises the academic dean as the chairperson alongside four other members.

The institute has also formulated a separate fifteen-member committee for an internal security audit with regard to the safety and security of healthcare personnel, patients and visitors. The committee will assess the security of all the areas of the campus including the outreach campuses during the day and night.